

పోస్టల్ బ్యాలెట్‌కు 22న ఆఖరు

పోస్టల్ బ్యాలెట్‌కు ఈ నెల 22వ తేదీన ఆఖరని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. - 8లో



అభివృద్ధే మా అజెండా

అభివృద్ధి, సంక్షేమమే తమ అజెండా అని తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. - 8లో



వేధింపులు తాళలేక రాజీనామా

టీడీపీ, జనసేన, బీజేపీ నేతల వేధింపులు తాళలేక పలువురు వలంటీర్లు రాజీనామా చేస్తున్నారు. - 8లో

న్యూస్‌రీల్

22న ఒంటిమిట్ట శ్రీసీతారాముల కల్యాణం



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఈవో ధర్మారెడ్డి, కలెక్టర్

తిరుపతి(అలిపిరి): వైఎస్‌ఆర్ కడప జిల్లా, ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 22న శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్‌ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌తో కలిసి శుక్రవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పీఏసీలోని సమావేశ భవనంలో ఈవో బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టీటీడీ అధికారులతో సమీక్షించారు. 22న సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీసీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ కుమార్, టీటీడీ సీఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవో నటేష్‌బాబు పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో తపాలశాఖ ఉద్యోగి



అక్కుర్తి సభలో తపాలాశాఖ ఉద్యోగి దుర్గాప్రసాద్

రేణిగుంట: శ్రీకాళహస్తి మండలం, అక్కుర్తి గ్రామంలో తపాలాశాఖ పోస్టుమన్ జీ.దుర్గాప్రసాద్ నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నాడు. టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కుటుంబంలో సన్నిహితులుగా మెలగడంతో పాటు వారు, వారి కుటుంబ సభ్యులు నిర్వహించే ఎన్నికల ప్రచారంలో జోరుగా పాల్గొంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. వీరికి ఎన్నికల నిబంధనలు వర్తించవా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఆహ్వానం



సంక్రాంతి రాజేంద్రుడు

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎస్పీఏ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌కు చెందిన సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే 'నేషన్ ఎడ్యుకేషన్ పాలసీ–2020'పై జరిగే శిక్షణా కార్యక్రమానికి కళాశాలకు చెందిన సంక్రాంతి రాజేంద్రుడుకి ఆహ్వానం అందింది. జిల్లా నుంచి ఈయనకు మాత్రమే ఈ అవకాశం లభించింది. దీంతో శుక్రవారం ప్రిన్సిపల్ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ వర్మ, అధ్యాపకులు ఆయనను అభినందించారు.



మా ప్రాణం నువ్వు!

- ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ ఫిజీషియన్
- ఇంటివద్దే వైద్య సేవలు
- మందులు, మాత్రలు ఉచితం
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వరం
- హర్షం వ్యక్తం చేస్తున్న అవ్వాతాతలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. పేద రోగులు, వృద్ధులు, దివ్యాంగులు, ఇతరత్రా వారిని దృష్టిలో ఉంచుకుని వినూత్న వైద్యసేవలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ఫ్యామిలీ ఫిజీషియన్‌కు పురుడు పోసింది. వైద్యుడితో పాటు నర్సు, ఆశ, ఇతర వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వైద్యసేవలందించేలా చర్యలు చేపట్టింది. నెలలో రోగులను రెండు సార్లు పరీక్షించేలా ఆదేశాలు జారీచేసింది. అలాగే వారికి నెలకు సరిపడా మందులు, మాత్రలతోపాటు ఇతర వైద్యసేవలందించి ఆయువు పోసింది. ఆస్పత్రుల చుట్టూ తిరగలేని అవ్వాతాతలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇది వరంగా మారింది.

'మా మనవడు జగనయ్య వచ్చాక మాకు ఇంటి వద్దే వైద్యసేవలందుతున్నాయి.. ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా.. ప్రయివేటు ఆస్పత్రుల్లో ఫీజులు కట్టాల్సిన అవసరం లేకుండా.. గ్రామానికే వచ్చి వైద్య పరీక్షలు చేస్తున్నారు. మందులు, మాత్రలు ఇస్తున్నారు.. మాకు ఇంతకన్నా ఏం కావాలి. జగనయ్యా..దండాలయ్యా.. నువ్వే మాతో ఉండాలయ్యా' అంటూ పలువురు దీవెనలందిస్తున్నారు. – సూళ్లూరుపేట



వృద్ధులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

జగనయ్యా..చల్లంగుండాలయ్యా



నా వయసు 71 సంవత్సరాలు. గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నా. గత ప్రభుత్వంలో నెలనెలా ప్రయివేట్ ఆస్పత్రికెళ్లి చూపించుకునేదాన్ని. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యసేవలు ఇంటి వద్దకే చేర్చారు. డాక్టర్, నర్సులను ఇంటివద్దకే పంపించి వైద్యం అందిస్తున్నారు. ముఖ్యంగా షుగర్, బీపీ పరీక్షలు చేసి, దానికి తగిన విధంగా మందులు నెలకు సరిపడా ఉచితంగా అందజేస్తున్నారు. వైద్య పరీక్షలకు, మందులకు డబ్బులు ఖర్చు చేసుకునే పరిస్థితి లేకుండా చేశాడు.. నా మనవడు జగనయ్య.. ఆయన చల్లగా పది కాలాలపాటు ఉండాలయ్యా.

– అపురూపవతి, కోటపోలూరు, సూళ్లూరుపేట మండలం

ఇంటి వద్దే వైద్యపరీక్షలు



మా ఊరికి ప్రతి నెలా 2వ తేదీన అత్తివరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వచ్చి వైద్య పరీక్షలు చేస్తున్నారు. వైద్యపరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు ఇస్తున్నారు. నెల మధ్యలో మరోసారి సిబ్బంది వచ్చి పరీక్షలు చేసి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. పేదల ఇళ్ల వద్దకే వచ్చి డాక్టర్లు వైద్యం అందించడం ఇంతవరకు ఏ ప్రభుత్వంలో చూడలేదు. సీఎం జగన్ పేదలకు కోసం ఈ పథకాన్ని అమలుచేసి ఆస్పత్రి దాకా నడిచి వెళ్లలేని వృద్ధులకు ఇంటివద్దే వైద్యసేవలందించి ఆదుకుంటున్నాడు. ఇంతకన్నా ఏం కావాలి..?

– గోను చెంగయ్య, పున్నేపల్లి గ్రామం, ఓజిలి మండలం



ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా 104లో గ్రామాలకు వెళ్తున్న డాక్టర్, వైద్య సిబ్బంది

నెలనెలా వైద్య సేవలు



విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేయడం వల్ల డాక్టర్లు నేరుగా ఇంటివద్దకే వచ్చి నెలనెలా పరీక్షలు చేస్తున్నారు. మొదటి నెల నుంచి క్రమం తప్పకుండా వైద్య సేవలందిస్తున్నారు. గతంలో నాయుడుపేటలోని ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లేదాన్ని. అక్కడ డబ్బులిచ్చి పరీక్షలు చేయించుకుని, మందులు కొనుక్కోవాల్సి ఉండేది. ప్రతినెలా పరీక్షలకు వెళితే కనీసం రెండు మూడు వేలు ఖర్చయ్యేది. ఇప్పుడు ఆ బాధలేదు. జగనన్న ఆదుకుంటున్నారు.

– సిద్ధప్పరెడ్డి కోటమ్మ, గర్భిణి, తాళ్వాయిపాడు గిరిజన కాలనీ

ఉచితంగానే మందులు



నాకు 60 ఏళ్లు. షుగర్, బీపీ ఉంది. ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితి లేదు. జగనన్న ప్రభుత్వంలో ఫ్యామిలీ డాక్టర్ ఇంటి వద్దకే వచ్చి నెలనెలా అన్ని పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు అందజేస్తున్నారు. వైద్యులు ఎంతో ఓపిగ్గా వచ్చి పరీక్షించి ఆరోగ్యపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇలాగే కొనసాగితే నాలాంటి వారు ఎంతో మందికి మంచి జరుగుతుంది.

– ఉచ్చూరు రామయ్య, ఉచ్చూరు గ్రామం, దొరవారిసత్రం మండలం

ఇంట్లోనే వైద్యం



నాకు చాలా సంవత్సరాలుగా షుగర్, బీపీ సమస్యలు ఉన్నాయి. వైద్య పరీక్షలు, మందులు తెచ్చుకునేందుకు ఆటోలో 20 కిలో మీటర్ల దూరంలోని తడ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి వచ్చేదాన్ని. ఇందుకోసం ఆటోకి రాను పోను ఖర్చులే కాకుండా తోడుగా మనిషి అవసరమయ్యేది. జగన్‌మోహన్‌రెడ్డి చలవతో ఇంటి వద్దకే అంబులెన్స్, డాక్టర్లు వచ్చి అన్ని పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చి వెళుతున్నారు. అదే సమయంలో మరే ఇతర సమస్యలు ఉన్నా వాటిని కూడా పరీక్ష చేసి మందులు ఇస్తున్నారు. ఊహించని రీతిలో ఇల్లు కదలకుండా వైద్యసేవలందిస్తున్నారు.

– పీ.పద్మ, వాటంబేడు, తడ మండలం

గ్రామంలోనే మంచి వైద్యం



నాకు వయస్సు పైబడింది. కొంత కాలంగా శ్వాససంబంధిత వ్యాధితో పాటు మోకాళ్ల నొప్పులు, కీళ్ల వ్యాధితో బాధపడుతున్నా. ఆర్థిక స్థోమత లేదు. కూలి పనులు చేయలేను. వృద్ధాప్య పింఛనే ఆధారం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ సెంటర్లు, ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా నాణ్యమైన వైద్యం అందుతోంది. వృద్ధాప్య సమస్యల వల్ల అనారోగ్యం కారణాలతో ఆస్పత్రికి కూడా వెళ్లలేని నిస్సహాయస్థితిలో ఉన్న నాకు ఫ్యామిలీ ఫిజీషియన్ ఏర్పాటు చేయడంతో డాక్టర్ నేరుగా ఇంటి వద్దకు చేరుకొని రక్త నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. సరైన వైద్య సేవలు అందిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టిపెట్టారు. నాణ్యమైన వైద్య సేవలు అందించేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.

– బండి అంకయ్య, చిల్లకూరు వడ్డిపాళెం, పెళ్లకూరు మండలం

మా మామ ప్రాణం నిలబెట్టారు



మా మామయ్య మద్దూరు రమణయ్యకు జబ్బు చేసి మూడేళ్లయ్యింది. పక్షవాతంతో మంచంపైనే ఉన్నారు. డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ద్వారా ఇంటికి వచ్చి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. డాక్టర్ ఇంటికే వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు సలహాలు అందిస్తున్నారు. సుదూర ప్రాంతమైన పట్టణాలకు మా మామను తీసుకుని వెళ్లలేని స్థితిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు పెట్టి మంచి పనిచేశారు. ఇలాంటి వైద్యులు గతంలో ఎప్పుడూ చూడలేదు.

– మద్దూరు అనిత, జువ్వలపాళెం, నాయుడుపేట

'కూటమి'కి ఓటమి తథ్యం



సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

సదుం : సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటమి తథ్యమని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం సదుం మండలంలోని ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, తమ హయాంలో ఈప్రాంతం రైతుల కోసం మూడు ప్రాజెక్టులు నిర్మిస్తుంటే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల అనంతరం న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి ఒక్క సంవత్సరంలోనే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. కూటమి గెలిస్తే మైనార్టీలకు సమస్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎంగా పనిచేసిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఇప్పుడు బీజేపీ తరఫున బరిలో దిగారని, ఆయనపై పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు చెబితే ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేరు చెపితే అమ్మ ఒడి లాంటి ఎన్నో పథకాలు గుర్తుకువస్తాయన్నారు. సీఎం చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో అలాంటి పథకం ఒక్కటైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. పేదలను సంక్షేమ పథకాలతో ఆదుకున్న ఘనత జగన్‌దని, జన్మభూమి కమిటీలతో దోచుకున్న చరిత్ర చంద్రబాబుదని విమర్శించారు. ఎన్నికల్లో గెలిచేందుకు అమలు కాని హామీలతో మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు వస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి కూటమి పార్టీల అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం కిరణ్ దుర్మార్గ ఆలోచనలతో రాష్ట్రం విడిపోయిందన్నారు.

ఇంటర్‌లో ఏడు



- ఇంటర్ ఫలితాల్లో తిరుపతి జిల్లాకు 7వ స్థానం

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడో స్థానంలో నిలిచింది. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో తిరుపతి జిల్లా 7వ స్థానంలో నిలిచినట్టు ఆర్‌ఐఓ జీవీ.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

87 పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా పరీక్షలు

ఇంటర్ ప్రథమ సంవత్సర జనరల్ విద్యార్థులు 29,195 మంది హాజరయ్యారు. వీరిలో 20,919 (70శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 25,990 మంది హాజరవగా వారిలో 21,062 (81శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సర విద్యార్థులు 1,086 మందికిగాను 595 (54.8శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సర విద్యార్థులు 963మందికి 652 (67.7శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ఉత్తీర్ణతా శాతంలోనూ జిల్లా 7వ స్థానంలో నిలిచింది.

బాలికలదే పైచేయి.

ఎప్పటిలానే ఈ ఏడాది బాలికలే పైచేయి సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో బాలికలు 73 శాతం, సీనియర్ ఇంటర్ జనరల్ విభాగంలో 84శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్‌లో ప్రథమ సంవత్సరంలోబాలికలు 69శాతం, ద్వితీయ సంవత్సరంలో 83శాతం ఉత్తీర్ణత సాధించారు.

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను మే 24నుంచి జూన్ 1వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో నిర్వహించనున్నట్లు ఆర్‌ఐఓ పేర్కొన్నారు.

మే 1నుంచి ప్రాక్టికల్స్

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్స్ మే 1నుంచి 4వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, ఇంప్రూవ్‌మెంట్‌కు సంబంధించిన ఫీజును ఈ నెల 18 నుంచి 24వ తేదీలోపు చెల్లించాల్సి ఉంటుంది.

అధైర్యపడొద్దు

మార్కులు తక్కువ వచ్చాయనో.. ఫెయిలయ్యామనో.. ఇతరత్రా కారణాలతో విద్యార్థులు అధైర్యపడొద్దని, క్షణికావేశపు నిర్ణయాలు తీసుకోవద్దని ఆర్‌ఐఓ సూచించారు.

ఇంటి స్థలాలు ఇవ్వడమే నేరమా?



తిరుపతిలో హోరెత్తిన ప్రచారం

- ఓట్లు కోసం చంద్రబాబులా నీచరాజకీయాలు చేయడం నాకు చేతకాదు
- టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇవ్వడం, జీతాలు పెంచడం తప్పా?
- తిరుపతిలో అభినయ్‌ని ఓడించడానికి కూటమి ఇన్ని కుట్రలా?
- తిరుపతి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన ఆగ్రహం



26వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష

తిరుపతి మంగళం : పాతికేళ్లుగా టీటీడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే నేరమా..? అంటూ టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. నగరంలోని 26, 27, 50 డివిజన్లలో శుక్రవారం ఆయన మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓట్లు కోసం చంద్రబాబులా నీచరాజకీయాలు చేయడం తనకు చేతకాదన్నారు. గతంలో తాను టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు టీటీడీ చరిత్రలో నిలిచిపోయేలా భక్తిచానల్, లలిత గోవిందం, దళితవాడల్లో శ్రీనివాస కల్యాణాలు వంటి మహోత్తర కార్యక్రమాలను చేశానని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో రెండోసారి టీటీడీ చైర్మన్‌గా అవకాశం లభించిందన్నారు. టీటీడీలో పనిచేస్తూ గత 25 ఏళ్లుగా ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగుల కల నెరవేర్చడం నేరమా..? అని ప్రశ్నించారు. అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, పోటు కార్మికులకు జీతాలు పెంచడమే తాను చేసిన నేరమా? అని నిలదీశారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు, పెంచిన జీతాలు రానివ్వకుండా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో తన కుమారుడు అభినయ్‌ని ఓడించడానికి టీటీడీ ఉద్యోగుల భవిష్యత్తును నాశనం చేయడం సమంజసం కాదన్నారు. టీటీడీ ఉద్యోగుల ఇళ్ల స్థలాలు, పెంచిన జీతాలను ఆపేయాలని కూటమి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. అభినయ్ చేసిన అభివృద్ధితో తిరుపతి నగర ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, కొండ మునిరెడ్డి, కేఎం.సత్య, వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, తలారి రాజేంద్ర, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, ఆదం రాధాకృష్ణారెడ్డి, బోకం అనిల్‌కుమార్, తాజిన్ ఉదయ్ వంశీ, శేఖర్‌రెడ్డి, దూదికుమారి, సింగిల్‌విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు కుప్పయ్య, బాబూయాదవ్ పాల్గొన్నారు.



క్లుప్తంగా

వేధింపులు తాళలేక రాజీనామా



కరకంబాడిలో గ్రామ వలంటీర్ల రాజీనామా

రేణిగుంట: మండలంలోని గురవరాజుపల్లి, కరకంబాడి పరిధిలోని 20 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. మండలంలోని గురవరాజుపల్లి పంచాయతీ పరిధిలో 9మంది, కరకంబాడి–3 సచివాలయ పరిధిలో 11మంది గ్రామ వలంటీర్లు రాజీనామాలు చేశారు. వారు సచివాలయానికి చేరుకుని రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తామన్నా నమ్మే అవివేకంలో వలంటీర్లు లేరన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు 22న ఆఖరు

తిరుపతి అర్బన్: ఎన్నికల విధుల్లోని ఉద్యోగులతోపాటు అత్యవసర సేవలు అందిస్తున్న విభాగాలకు చెందిన వారు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్‌ను వాడుకోవాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. నిబంధనల మేరకు 18ఏ ప్రకారం ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 22వ తేదీలోపు రిటర్నింగ్ అధికారికి 12డీ ఫామ్‌ను సమర్పించాలని సూచించారు.

300 సెల్‌ఫోన్ల అప్పగింత

చిత్తూరు అర్బన్: జిల్లా వ్యాప్తంగా పలువురు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను 'చాట్‌బాట్' యాప్ ద్వారా పోలీసుశాఖ రికవరీ చేసింది. సుమారు రూ.65 లక్షల విలువైన 300 సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించింది. శుక్రవారం చిత్తూరులోని పోలీసు అతిథిగృహంలో ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల జోరు



సూళ్లూరుపేట: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, వేనాటి రామచంద్రారెడ్డి





కండువా వేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, యల్లావజ్జలపల్లిలో ఆహ్వానిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సూళ్లూరుపేట: వైఎస్సార్‌సీపీలోకి వలస జోరు కొనసాగుతోంది. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ పలువురు అభిమానులు, నేతలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు వేనాటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సమక్షంలో శుక్రవారం సూళ్లూరు, నాగరాజుపురం, బొగ్గుల కాలనీకి చెందిన టీడీపీ నాయకులు సుమారు వంద మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీలో సీనియర్ నాయకులుగా ఉన్న వేనాటి రామచంద్రారెడ్డి ఇటీవలే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆ తరువాత ఆయన తన అనుచరులతో మాట్లాడుతూ టీడీపీ మహిళా నాయకురాలు కుప్పంపాటి రాజేశ్వరితో పాటు సుమారు 25 మంది మహిళలు, విశ్రాంత ఎంఈఓ పిట్ల సోక్రటీస్, వారితో పాటు సూళ్లూరు యువత చరణ్ ఆధ్వర్యంలో సుమారు 75 మంది పార్టీలో చేరేందుకు ముందుకొచ్చారన్నారు. వారికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేనాటి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య గెలుపు ఖాయమన్నారు. అలాగే రాష్ట్రంలో కూడా 175కి 175 సీట్లు సాధించి రెండోసారి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం కూడా ఖరారైపోయిందన్నారు. టీడీపీ నుంచి మరికొంతమంది నాయకులు పార్టీలో చేరే అవకాశం వుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో వేనాటి అనే ఇంటిపేరుకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఆ గుర్తింపుతోనే ఈ రోజున వంద మంది మంచి నాయకులు పార్టీలో చేరారని అన్నారు. కార్యక్రమంలో నాగేశ్వరాలయం చైర్మన్ చెన్నారెడ్డి స్వామిరెడ్డి, వాయిలూరు వెంకటేశ్వర్లు, పండ్లూరు రాఘవ, వరాలబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 80 కుటుంబాలు

దక్కిలి: లింగసముద్రం పంచాయతీ, చాకలపల్లి గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు, సంగనపల్లి పంచాయతీలో మరో 30 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వారంతా వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చాకపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, సంగనపల్లి సర్పంచ్ రాపూరు చిరంజీవి ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ.జగన్ మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పలువురు టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం, చిలకావారికండ్రిగ గ్రామానికి చెందిని పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోచేరిన వారిలో మనోహర్, ముని, వెంకటయ్య, బాబు, శ్రీనివాసులు, పురుషోత్తం, వెంకటేష్, తిరుపాల్, కృష్ణయ్య, సుందరరాజు, వెంకటరమణయ్య, వారి అనుచరులు ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, నాయకులు వాసుదేవనాయుడు, భాస్కర్, చెంగల్ రాయులు, మణినాయుడు, సుబ్బయ్య, గంగాధరం పాల్గొన్నారు.

బీజేపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి

ఏర్పేడు: మండలంలోని మడిబాక గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఇందులో బీజేపీ చెందిన మద్దు సుబ్రమణ్యం యాదవ్, ఆయన అనుచరులు ఉన్నారు. వీరికి శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు గంగయ్య యాదవ్, రవియాదవ్, గోపీయాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పెద్దమసీద్ మొత్తువల్లి అక్రమ్‌బాయ్, వసీం వారి అనుచరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీకి ఆహ్వానించారు. ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, జనార్దన్‌రావు పవార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీకాళహస్తి మండలం, యలంపాడు, ఆంజనేయపురం గ్రామాలకు చెందిన సుమారు 200మంది టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.



పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



శ్రీకాళహస్తి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ



రాజకీయ పార్టీల నేతలతో మాట్లాడుతున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

తిరుపతి అర్బన్: మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రాజకీయపార్టీల నేతల సమక్షంలో తొలి ర్యాండమైజేషన్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత ఈవీఎం, వీవీప్యాట్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్‌సైట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తిచేశామన్నారు. డీఈఓ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వీవీప్యాట్స్‌ల మొదటి ర్యాండమైజేషన్‌ను చేపట్టినట్టు వెల్లడించారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓలు అదితిసింగ్, నిషాంత్ రెడ్డి, చంద్రముని, కిరణ్‌కుమార్, రామ్మోహన్, నరసింహులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నుంచి మనోహరాచారి, కాంగ్రెస్ పార్టీ నుంచి రవి, ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రతినిధి హాజరయ్యారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ ఏటీసీ వద్దకు చేరింది. గురువారం అర్ధరాత్రి వరకు 62,633 మంది స్వామివారిని దర్శించుకోగా, 29,633 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.53 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

అభివృద్ధే మా అజెండా



మోహిత్ రెడ్డిని సత్కరిస్తున్న టీటీడీ కాంట్రాక్టర్స్, విశ్రాంత ఉపాధ్యాయులు

- తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వెల్లడి

చంద్రగిరి(తిరుచానూరు): 'ప్రజాసంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే మా అజెండా' అని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని యోగిమల్లవరంలో టీటీడీ క్లాస్– 1 కాంట్రాక్టర్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో టీటీడీ కాంట్రాక్టర్స్, విశ్రాంత ఉపాధ్యాయులతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు నాన్నను ఆదరించారు. అందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. మీ అందరి నమ్మకాన్ని వమ్ముచేయక నాన్న ప్రజాసేవకు సంకల్పించారు. నేను కూడా ఆయన బాటలో పయనిస్తా. తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకుంటా..' అని తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరిలో అత్యధిక మెజారిటీ సాధించి సీఎం జగనన్నకు కానుకగా అందిద్దామని పిలుపునిచ్చారు. చరిత్రలో నిలిచిపోయేలా చంద్రగిరిని రూ.900 కోట్లతో అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగింపునకు వైఎస్సార్‌సీపీని ఆదరించాలని విన్నవించారు. రాష్ట్రంలోనే కనీవినీ ఎరుగని రీతిలో చంద్రగిరి అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులురెడ్డి అన్నారు. అంతకుముందు శ్రీనివాస్‌రెడ్డి చెవిరెడ్డి మోహి త్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. గెజిటెడ్ ఆఫీసర్స్ అసో సియేషన్ అధ్యక్షులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, టీటీడీ కాంట్రాక్టర్స్ నరసింహారెడ్డి, శివశంకర్‌రెడ్డి, శేషారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటాం



రామానూజపల్లిలో హర్షిత్‌రెడ్డిపై పూలవర్షం



రామానుజపల్లిలో ప్రచారం చేస్తున్న హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: 'చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేసి చూపించాం.. ఒక్క అవకాశం ఇచ్చి ఓటు ద్వారా మోహిత్ అన్నను ఆశీర్వదించండి' అని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం, రామానుజపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని హర్షిత్‌రెడ్డి చేపట్టారు. గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. రామానుజపల్లి పంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ఎమరాల్డ్స్ విజయదుందుబి




జేసీ.నిఖిల్‌జైన్




ఎం.రాధిక

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు ఈ.గిరిధర్, కె.విశ్వనాథ్ తెలిపారు. సీనియర్ ఇంటర్ సీఈసీలో జేసీ.నిఖిల్‌జైన్ 975, ఆర్‌పీ.ఖుషి 974, ఎంఈసీలో ఎం.రాధిక 968, బీ.లిఖిత్ 967, ఎం.ప్రణవ్ 961 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంఈసీ ఫలితాల్లో బీ.వాసు 489, జీడీ.రోహిత్ 487, ఎం.బాలాజీ 486, కే.రమ్య, జీ.యశంత్, ఓ.లక్ష్మీనారాయణ 482, ఎంపీసీలో ఏ.వేలుమురుగన్ 458, ఎం.గిరిచరణ్ 454, డీ.పూర్దేష్ 453, సీఈసీలో ఆర్.గణేష్ 478, ఆర్.మనోజ్ 469, కే.సంజయ ఆచారి 468, సీ.మయాంక్ 466మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సీకాం ప్రతిభ



కె.హర్షద్ పర్వేజ్



ఎస్.ఫాహిమ

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సీకాం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ టీ.సురేంద్రనాథరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీ ఫలితాల్లో కె.హర్షద్ పర్వేజ్ 974, ఎంపీసీలో ఎస్.ఫాహిమ 966, సీఈసీలో బి.చైతన్యకుమార్ 940, బైపీసీలో ఎస్.ధరణి 928 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంఈసీలో డీ.తక్షిత్‌రెడ్డి 467, సీఈసీలో ఎన్.విజయ్‌కుమార్ 469, ఎంపీసీలో టీ.వర్ష 438 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విజయకేతనం



విద్యార్థులతో శ్రీచైతన్య విద్యాసంస్థ ఏజీఎం, డీన్‌లు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో తిరుపతిలోని శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఓ.మధుమిత 989, కేపీ.మోక్షిత, టీ.లోహిత్, పీ.గురుపవన్ 987, జీబీ.కీర్తి, ఎం.బిందు 986, సీ.లిఖిత, బీ.సాయిస్వరూప, ఎం.సాయి నవనీత, ఏ.రాఘవి, టీ.అమృతవర్షిని, బీ.సాయికీర్తన, జీ.భార్గవి, షేక్ షమీర్ అహ్మద్, ఎంవీ.కల్పన, బీ.దివ్య 985మార్కులు, బైపీసీ విభాగంలో కే.ప్రియదర్శిని 986, బీ.దివ్య 985, టీ.కల్పన 984, ఎం.హిమవర్ష 983 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు ఎం.కీర్తన, ఎం.మహేశ్వరి, జె.మహేష్, వి.నందీప్‌లు 466 మార్కులు, పీ.జ్ఞానదీక్షిత, పీ.పవన్‌కుమార్, టీ.నాగసారిక, ఎండీ.జావీద్ 465, బైపీసీ విభాగంలో 440మార్కులకు ఎస్.హారిత, ఈ.భువనహాసిని, టీ.శారదాదేవి, ఎం.గీతిక 433మార్కులు సాధించారు. వీరిని ఆ విద్యాసంస్థ ఏజీఎం బీవీ.ప్రసాద్, డీన్‌లు కేఎల్‌జీ.ప్రసాద్, రామమోహన్‌రావు, కుమార్, భాస్కర్ అభినందించారు.